# మన ప్రజా ప్రతినిధి

ప్రశ్నించడం కోసం...?

RNI NO. TELTEL/2023/90455

ప్రజా ప్రతినిధి NEWS టీ.వి

తెలుగు దినపత్రిక

ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :266 బుధవారం జులై 22 2026, పేజీలు - 4 వేల : 2/-

epaper.manaprajaprathinidhi.com


PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH


# అవినీతి అక్రమాలకు అడ్డగా మారిన... మహబూబ్ నగర్ జిల్లా జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం

- మహబూబ్ నగర్ జిల్లా జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం అవినీతికి అడ్డాగా ?
- అక్రమాల మాఫియాను నడిపిస్తున్న కార్యాలయం ప్రజలు ఆగ్రహం.. !
- అమ్యామ్యాల మత్తులో కురుకుపోయిన జాయింట్ సబ్ రిజిస్ట్రార్ ?
- మహబూబ్ నగర్ జిల్లా జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో అవినీతి రెచ్చిపోతున్నట్లు ప్రజలు బహిరంగంగా ఆరోపిస్తున్నారు.?
- రియల్ ఎస్టేట్ భూములను ఆసరాగా చేసుకుని, సబ్ రిజిస్ట్రార్ తన కార్యాలయ సిబ్బందితో కలిసి అక్రమ వసూళ్ల రాజ్యం నడుపుతున్నారని బాధితులు మండిపడుతున్నారు ?













(తెలంగాణ స్టేట్ బ్యూరో ప్రత్యేక కథనం మహబూబ్ నగర్ జిల్లా జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయం)//మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక నిఘాలో భాగంగా:డాక్యుమెంట్ చూడక ముందే ప్రశ్న ఒకటే మీరు "కస్టమరా లేకఢ ఏజెంటా?జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో డాక్యుమెంటుతో పనిలేదు. డాక్యుమెంట్ తెచ్చింది కస్టమర్ లేక ఏజెంట్ అనేది నాకు ప్రాధాన్యత జాయింట్ సబ్ రిజిస్ట్రార్ పని చేస్తున్నారని విమర్శలు వినిపిస్తున్నాయి..?ఎవరు డాక్యుమెంట్ తెచ్చారన్న దాని ఆధారంగా ఫైల్ స్పీడ్ నిర్ణయం.!ఏజెంట్ చేతిలో ఉంటే వేగంగా పని అమలు సాధారణ పౌరుడు చేతిలో ఉంటే ఆలస్యం, అడ్డంకులు.?ప్రతి ఫైల్ పైన నోట్ల కట్టని బట్టి ప్రాధాన్యత పెరగడం, తగ్గడం నిత్యకృత్యంగా మారిందని వాదనలు వినిపిస్తున్నాయి.!డాక్యుమెంట్స్ కూడా ఏజెంట్ చేతే సృష్టించే పరిస్థితి !సాధారణంగా ప్రజలు తెచ్చే డాక్యుమెంట్స్‌లో చిన్న తప్పులు ఉన్నా మార్గనిర్దేశం చేయాల్సిన చోటసబ్ రిజిస్ట్రార్ ఏజెంట్ దగ్గరికి వెళ్లండిఢ మా వాళ్లదగ్గరే చేయించండి !అంటూ ప్రజలను ఏజెంట్ల దగ్గరికే నెట్టేస్తున్నారని సమాచారం.తప్పుల డాక్యుమెంట్లను కూడా ఏజెంట్లే "సెట్" చేసి తీసుకువస్తున్నారని, ఈ మొత్తం వ్యవహారంలో భారీ నోట్ల రవాణా జరుగుతుందనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి.?ఉన్నతాధికారుల మొద్దు నిద్ర సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో జరిగే అవకతవకలు అక్రమాలకు ఉన్నతాధికారులు ఉదాశిన వైఖరి కారణమని బహిరంగంగా ఆరోపణ వినిపిస్తున్నాయి. ?ఇంత తతంగం జరుగుతున్న ఉన్నతాధికారులు నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం పై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ?వారు నిద్ర మత్తు కారణంగానే కార్యాలయం సిబ్బంది ఇష్ట రాజ్యాంగ వ్యవహరిస్తున్నారని విమర్శలు గుప్పిస్తున్నాయి..సబ్ రిజిస్ట్రార్ చెప్పిందే చట్టంరిజిస్ట్రేషన్ ఛార్జీలు, ఫీజులు ప్రభుత్వ నియమాలే ఉన్నా స్థానికంగా మాత్రం జాయింట్ సబ్ రిజిస్ట్రార్ తానే రూల్స్, తానే రేట్స్ అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని అన్నారు.!"ప్రభుత్వం చెప్పిందే పన్నుఢ మాకు దానితో పని లేదు! మా రేటే తుది రేటు!"అన్నట్టుగా వ్యవహరిస్తున్నారని ప్రజలు మండిపడుతున్నారు.?మహబూబ్ నగర్ జిల్లా జాయింట్ సబ్ రిజిస్ట్రార్ కార్యాలయంలో ఇంత అవినీతి జరుగుతున్న జిల్లాలో జాడ లేని అవినీతి నిరోధక శాఖ విజిలెన్స్ అధికారులు జాయింట్ సబ్ రిజిస్ట్రార్ పై నిఘాను వహించి సబ్ రిజిస్ట్రార్ పై తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్న ప్రజానీకం వేచి చూడండి అతి త్వరలో మీ ముందుకు మరో సంచలనాత్మక కథనంతో మీ మా మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రికలో








మన
ప్రశ్నించడం కోసం...?
RNI NO. TELTEL/2023/90455
# ప్రజా ప్రతినిధి
తెలుగు దినపత్రిక
ప్రజా ప్రతినిధి NEWS టీ.వి
ఎడిటర్: జి. శ్రీనివాస్ సంపటి : 3 సంచిక :266 బుధవారం జూలై 22 2026, పేజీలు - 4 వేల : 2/-
epaper.manaprajaprathinidhi.com
PUBLISHED FROM: TELANGANA /ANDHRAPRADESH

# నీట్ లీక్‌పై మోదీ ఆగ్రహం

- పేపర్ లీక్‌ల నివారణ జాతీయ బాధ్యతన్న ప్రధాని
- పరీక్షల వ్యవస్థను పటిష్ఠం చేయాలని పిలుపు
- యువత భవిష్యత్తుపై ఉమ్మడి బాధ్యతను గుర్తు చేసిన మోదీ



న్యూఢిల్లీ, జూలై 21 (మనప్రజాప్రతినిధి): నీట్–యూజీ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంలో బాధ్యులైన వారిపై అత్యంత కఠిన చర్యలు తీసుకోవాలని ప్రధాని నరేంద్రమోదీ స్పష్టం చేశారు. పరీక్షల ప్రశ్నపత్రాల లీకేజీని అరికట్టడం దేశానికి సంబంధించిన ఉమ్మడి బాధ్యత అని పేర్కొంటూ, భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పటిష్ఠమైన పరీక్షల వ్యవస్థను రూపొందించాలని పిలుపునిచ్చారు. ఈ విషయాలను ఎన్డీయే పార్లమెంటరీ పార్టీ సమావేశం అనంతరం కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు వెల్లడించారు. పరీక్షల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేని పారదర్శకమైన, భద్రమైన వ్యవస్థను కేంద్రం, రాష్ట్రాలు, సంబంధిత సంస్థలు కలిసి నిర్మించాలని ప్రధాని సూచించినట్లు రిజిజు తెలిపారు. విద్యార్థుల ప్రయోజనాల పరిరక్షణకు ప్రభుత్వం పూర్తిగా కట్టుబడి ఉందని, దేశ యువత భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని ప్రతి చర్య తీసుకుంటామని ప్రధాని పేర్కొన్నట్లు వెల్లడించారు.నీట్ ప్రశ్నపత్రం లీకేజీ విషయం వెలుగులోకి వచ్చిన వెంటనే ప్రభుత్వం వేగంగా స్పందించిందని ప్రధాని గుర్తు చేశారు. కేసులో నిందితులను అరెస్టు చేయడంతో పాటు విద్యార్థుల ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని తిరిగి పరీక్ష నిర్వహించినట్లు ఆయన పేర్కొన్నారని రిజిజు తెలిపారు. దోషులను చట్టం ప్రకారం కఠినంగా శిక్షిస్తామని ప్రధాని స్పష్టం చేసినట్లు వెల్లడించారు. పార్లమెంట్ సమావేశాల సందర్భంగా ఎన్డీయే భాగస్వామ్య పక్షాలు ప్రభుత్వానికి సంఘీభావంగా ఉండాలని ప్రధాని కోరినట్లు సమాచారం. అదే సమయంలో ప్రతిపక్షాలు కూడా దేశ ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని పార్లమెంట్‌లో నిర్మాణాత్మక చర్చలకు సహకరించాలని సూచించారు. యువత భవిష్యత్తు రాజకీయాలకు అతీతమైన అంశమని, దీనిపై అన్ని రాజకీయ పార్టీలు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.మరోవైపు నీట్ ప్రశ్నపత్రం లీకేజీ వ్యవహారంపై విద్యార్థుల నిరసనలు ఢిల్లీలో కొనసాగుతున్నాయి. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని డిమాండ్ చేస్తూ విద్యార్థి సంఘాలు ఆందోళన నిర్వహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో ప్రభుత్వం తరఫున కేంద్ర మంత్రి జేపీ నడ్డా నిరసనకారుల ప్రతినిధులతో సమావేశమై వారి డిమాండ్లను స్వీకరించినట్లు సమాచారం. నీట్ వ్యవహారం దేశవ్యాప్తంగా చర్చనీయాంశంగా మారిన వేళ ప్రధాని చేసిన వ్యాఖ్యలకు ప్రాధాన్యం ఏర్పడింది. పరీక్షల విశ్వసనీయతను కాపాడేందుకు మరింత కట్టుదిట్టమైన చర్యలు తీసుకోవాలని, విద్యార్థుల భవిష్యత్తుతో రాజీపడే పరిస్థితి ఎట్టి పరిస్థితుల్లోనూ ఉండకూడదని ప్రధాని స్పష్టం చేసినట్లు కేంద్ర ప్రభుత్వం వెల్లడించింది.

# నీట్ ఆందోళనలో ఉద్రిక్తత

- నీట్ ఉద్యమం కొనసాగింపు
- జంతర్‌మంతర్‌లో నిరసన కొనసాగిస్తున్న విద్యార్థులు
- ఐదు కేసులతో దర్యాప్తు ముమ్మరం
- పరీక్షల వ్యవస్థలో సంస్కరణలకు ప్రధాని పిలుపు



న్యూఢిల్లీ, జూలై21(మనప్రజాప్రతినిధి): నీట్–యూజీ పరీక్షల నిర్వహణలో అవకతవకలు జరిగాయన్న ఆరోపణల నేపథ్యంలో ఢిల్లీలో విద్యార్థుల ఆందోళనలు మంగళవారం కూడా కొనసాగాయి. సోమవారం పార్లమెంట్ వైపు నిర్వహించిన ర్యాలీ హింసాత్మకంగా మారిన నేపథ్యంలో జంతర్‌మంతర్ వద్ద విద్యార్థులు, నిరసనకారులు మళ్లీ చేరుకుని తమ నిరసనను కొనసాగించారు. భద్రతా దృష్ట్యా అక్కడ భారీగా 2

# బల్కంపేట ఎల్లమ్మకు పట్టువస్త్రాలు




- కళ్యాణోత్సవంలో పాల్గొన్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్
- గీతా రెడ్డితో కలిసి ప్రత్యేక పూజలు 2
- రాష్ట్ర శ్రేయస్సు కోసం అమ్మవారికి ప్రార్థనలు

# హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం



- కోర్టు ధిక్కరణపై రంగనాథ్‌ను నిలదీసిన ధర్మాసనం
- కోర్టు ఉత్తర్వుల అమలుపై తీవ్ర వ్యాఖ్యలు
- ప్రైవేటు భూముల్లో జోక్యంపై ప్రశ్నల వర్షం 2

# ఎల్ నినోకు సర్కార్ సన్నద్ధం




- ముందస్తు కార్యాచరణపై వివరించిన భట్టి విక్రమార్క
- అవగాహన సదస్సులో పాల్గొన్న మంత్రి మహమ్మద్ అజారుద్దీన్
- వ్యవసాయం, విద్యుత్, తాగునీటి రంగాలపై ప్రత్యేక దృష్టి 2

# ధర్మారంలో కేటీఆర్‌కు ఘన స్వాగతం

- మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో స్వాగతం
- బీఆర్ఎస్ శ్రేణుల నుంచి ఆత్మీయ స్వాగతం



2

# బీసీ గురుకులాల తనిఖీలు పూర్తి చేయాలి



-వీడియో కాన్ఫరెన్స్‌లో ఆదేశాలు జారీ చేసిన మంత్రి పొన్నం ప్రభాకర్
-ప్రతి ఆర్‌సీవో వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటించాలని సూచన
-నాణ్యమైన విద్యతో పాటు క్రీడలు, కళలకు ప్రాధాన్యం కల్పించాలని ఆదేశం 3

# 260 మంది విద్యార్థులకు సత్కారం

-షైనింగ్ స్టార్ అవార్డుల్లో పాల్గొన్న మంత్రి నారాయణ
-ప్రతిభకు నగదు బహుమతులు, పతకాలు ప్రదానం
-కష్టపడి చదివితేనే విజయమని విద్యార్థులకు సూచన

నెల్లూరు, జూలై 21 (మనప్రజాప్రతినిధి): నెల్లూరులో నిర్వహించిన షైనింగ్ స్టార్ అవార్డ్స్2026 కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి పొంగూరు నారాయణ పాల్గొని వివిధ విద్యా విభాగాల్లో ప్రతిభ కనబరిచిన 260 మంది విద్యార్థులను సత్కరించారు. విద్యార్థులకు అవార్డులు, పతకాలు, నగదు బహుమతులు అందజేసి అభినందించారు. ఈ విజయానికి తోడ్పడిన తల్లిదండ్రులు, ఉపాధ్యాయులను కూడా ప్రత్యేకంగా అభినందించారు. ఈ సందర్భంగా 2

# బల్కంపేట ఎల్లమ్మకు పట్టువస్త్రాలు

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, జూలై 21 (మనప్రజాప్రతినిధి): హైదరాబాద్ లోని బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి వార్షిక కళ్యాణ మహోత్సవంలో అటవీ, పర్యావరణ, దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి కొండా సురేఖతో పాటు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అమ్మవారికి సంప్రదాయబద్ధంగా పట్టువస్త్రాలు సమర్పించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సతీమణి గీతా రెడ్డితో కలిసి కళ్యాణోత్సవంలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు తీసుకున్నారు. ఆలయానికి చేరుకున్న మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్‌కు దేవాలయ అధికారులు, అర్చకులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. అనంతరం వేద ఆశీర్వచనాలతో పాటు తీర్థప్రసాదాలను అందజేశారు. కళ్యాణోత్సవం సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజల్లో పాల్గొని రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మంత్రి కొండా సురేఖ మాట్లాడుతూ బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి కళ్యాణోత్సవానికి లక్షలాది మంది భక్తులు తరలివచ్చి భక్తిశ్రద్ధలతో అమ్మవారిని దర్శించుకుంటున్నారని తెలిపారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ప్రభుత్వం విస్తృత ఏర్పాట్లు చేసిందని, ముఖ్యంగా చిన్నారులు, వృద్ధులు, దివ్యాంగులు, శివసత్తుల కోసం ప్రత్యేక సౌకర్యాలు కల్పించినట్లు చెప్పారు. మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆరాధ్య దైవమైన బల్కంపేట ఎల్లమ్మ అమ్మవారి ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలంతా సుఖసంతోషాలతో ఉండాలని ఆకాంక్షించారు. రాష్ట్రంలో మంచి వర్షాలు కురిసి రైతులు సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబం ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని అమ్మవారిని ప్రార్థించినట్లు తెలిపారు. దేవాదాయ ధర్మాదాయ శాఖ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా నిర్వహిస్తున్న వరుణ యాగాలు, ప్రత్యేక పూజల ఫలితంగా దైవానుగ్రహంతో తెలంగాణలో సమృద్ధిగా వర్షాలు కురుస్తున్నాయని మంత్రి కొండా సురేఖ పేర్కొన్నారు. ఈ వర్షాలతో రాష్ట్రం పాడిపంటలతో సస్యశ్యామలంగా మారి రైతాంగం అభివృద్ధి చెందాలని ఆకాంక్షించారు. అమ్మవారి ఆశీస్సులతో తెలంగాణ అన్ని రంగాల్లో మరింత పురోగతి సాధించాలని, ప్రతి కుటుంబంలో సుఖశాంతులు, ఐశ్వర్యం వెల్లివిరియాలని మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్ ప్రార్థించారు. బల్కంపేట ఎల్లమ్మ ఆలయ వైభవాన్ని మరింత పెంపొందించేందుకు ప్రభుత్వం అవసరమైన చర్యలు కొనసాగిస్తుందని తెలిపారు.

# నీట్ ఆందోళనలో ఉద్రిక్తత

మెదటి పేజీ తరువాయి



పోలీసు బలగాలను మోహరించారు. సోమవారం జరిగిన ఘర్షణలకు సంబంధించి ఢిల్లీ పోలీసులు ఐదు ప్రథమ సమాచార నివేదికలు నమోదు చేశారు. హింసకు కారణమైన వారిని గుర్తించేందుకు మొబైల్ వీడియోలు, సీసీటీవీ దృశ్యాలు, డ్రోన్ చిత్రాలు, పోలీసుల శరీర కెమెరాల దృశ్యాలతో పాటు వందలాది వీడియోలను పరిశీలిస్తున్నారు. పరిస్థితిని పూర్తిగా అదుపులో ఉంచేందుకు కీలక ప్రాంతాల్లో నిఘాను మరింత పెంచారు. సోమవారం జరిగిన ఘర్షణల్లో 118 మంది పోలీసు సిబ్బందితో పాటు పలువురు నిరసనకారులు కూడా గాయపడినట్లు అధికారులు తెలిపారు. నిరసనకారులు బారికేడ్లను దాటేందుకు ప్రయత్నించడంతో పరిస్థితి ఉద్రిక్తంగా మారిందని పోలీసులు పేర్కొనగా, తమపై అనవసరంగా బలప్రయోగం చేశారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ఈ ఘటన దేశవ్యాప్తంగా తీవ్ర చర్చకు దారితీసింది. కేంద్ర విద్యాశాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ రాజీనామా చేయాలని, పరీక్షల నిర్వహణలో పారదర్శకత తీసుకురావాలని నిరసనకారులు డిమాండ్ చేస్తున్నారు. అయితే సోమవారం తరహాలో పార్లమెంట్ వైపు మరోసారి భారీ ర్యాలీ చేపట్టబోమని, జంతర్‌మంతర్ వేదికగా తమ ఆందోళనను కొనసాగిస్తామని ఉద్యమ నాయకులు ప్రకటించారు. మరోవైపు పరీక్షల నిర్వహణ వ్యవస్థను పూర్తిగా పటిష్ఠంగా మార్చాల్సిన అవసరం ఉందని ప్రధాని నరేంద్రమోదీ పేర్కొన్నారు. ప్రశ్నపత్రాల లీకేజీ వంటి ఘటనలు పునరావృతం కాకుండా కట్టుదిట్టమైన పరీక్షల వ్యవస్థను రూపొందించేందుకు కేంద్ర ప్రభుత్వం చర్యలు చేపడుతోందని వెల్లడించారు. ఇదే సమయంలో ప్రతిపక్ష పార్టీలు పోలీసుల చర్యలపై పార్లమెంట్‌లో చర్చ జరపాలని డిమాండ్ చేస్తున్నాయి. ఢిల్లీలో పరిస్థితిని ఎప్పటికప్పుడు సమీక్షిస్తున్న పోలీసులు శాంతిభద్రతలకు విఘాతం కలగకుండా అదనపు బలగాలను మోహరించారు. విద్యార్థుల నిరసనలు కొనసాగుతున్న నేపథ్యంలో రాజధానిలో అప్రమత్తత కొనసాగుతోంది. పరీక్షల వ్యవస్థలో సంస్కరణలు, బాధ్యులపై చర్యలు, విద్యార్థుల డిమాండ్లపై కేంద్ర ప్రభుత్వం ఎలాంటి నిర్ణయం తీసుకుంటుందనే అంశంపై దేశవ్యాప్తంగా ఆసక్తి నెలకొంది.

# హైడ్రా కమిషనర్‌పై హైకోర్టు ఆగ్రహం

మెదటి పేజీ తరువాయి



హైదరాబాద్, జూలై 21 (మనప్రజాప్రతినిధి): హైడ్రా కమిషనర్ ఏవీ రంగనాథ్‌కు మంగళవారం తెలంగాణ హైకోర్టులో చేదు అనుభవం ఎదురైంది. హైకోర్టుకు చేరుకున్న ఆయన వీఐపీల కోసం కేటాయించిన గేట్ నంబర్–6 ద్వారా కాకుండా సాధారణ ప్రజలు ఉపయోగించే గేట్ నంబర్–4 ద్వారా ప్రవేశించాలని భద్రతా సిబ్బంది సూచించారు. దీంతో సాధారణ ప్రజలు వాహనాలు నిలిపే ప్రదేశంలో కారును నిలిపి అక్కడి నుంచి నడుచుకుంటూ కోర్టు ఆవరణలోకి వెళ్లారు. మరోవైపు ప్రైవేటు ఆస్తి వివాదానికి సంబంధించిన కేసు విచారణ సందర్భంగా హైడ్రా కమిషనర్ వ్యవహారశైలిపై హైకోర్టు తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. ఒకే అంశానికి సంబంధించి ఏకంగా మూడు కోర్టు ధిక్కరణ పిటిషన్లు దాఖలవడం అత్యంత తీవ్రమైన విషయమని పేర్కొంది. కోర్టు ఉత్తర్వులను పదేపదే ఉల్లంఘించడానికి కారణమేమిటని ధర్మాసనం రంగనాథ్‌ను ప్రశ్నించింది. ప్రైవేటు ఆస్తిలో జోక్యం చేసుకోవద్దని స్పష్టమైన ఉత్తర్వులు అమల్లో ఉన్నప్పటికీ వాటిని పట్టించుకోకుండా వ్యవహరించడం ఎందుకని హైకోర్టు నిలదీసింది. కోర్టు ధిక్కరణ అలవాటుగా మారిందా, న్యాయస్థానం ఉత్తర్వులను ఉల్లంఘించడం పరిపాటిగా చేసుకున్నారా అంటూ ఘాటుగా వ్యాఖ్యానించింది. ఒకే వ్యవహారంపై వరుసగా ధిక్కరణ పిటిషన్లు రావడం కోర్టు ఉత్తర్వుల పట్ల నిర్లక్ష్యాన్ని సూచిస్తోందని అభిప్రాయపడింది. ఈ కేసులో బాధితుడు కేవలం పిటిషనర్ మాత్రమే కాదని, కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘించడం ద్వారా స్వయంగా న్యాయస్థానమే బాధితురాలిగా మారిందని ధర్మాసనం వ్యాఖ్యానించింది. న్యాయవ్యవస్థ పట్ల గౌరవం ఉంటే కోర్టు ఆదేశాలను తప్పనిసరిగా అమలు చేయాల్సిన బాధ్యత ప్రతి ప్రభుత్వాధికారిపై ఉంటుందని స్పష్టం చేసింది. ప్రభుత్వమైనా, ప్రభుత్వ అధికారులు అయినా చట్టానికి అతీతులు కాదని హైకోర్టు స్పష్టం చేసింది. నీటి వనరులు, నాలాలు, కాలువల పరిరక్షణ పేరుతో కోర్టు ఉత్తర్వులను పక్కనబెట్టి ప్రైవేటు భూముల్లోకి ప్రవేశించడం ఏ చట్టం ప్రకారం సమర్థనీయమో వివరించాలని ప్రశ్నించింది. యజమాని అనుమతి లేకుండా ప్రైవేటు భూమిలోకి వెళ్లకూడదన్న ప్రాథమిక న్యాయసూత్రం తెలియదా అని ధర్మాసనం ప్రశ్నించింది. ప్రభుత్వ భూములను రక్షించడమే లక్ష్యమైతే ప్రైవేటు వ్యక్తిపై పోలీసు ఫిర్యాదు ఎందుకు నమోదు చేశారని కూడా హైకోర్టు ప్రశ్నించింది. కోర్టు ఉత్తర్వులను ధిక్కరించే చర్యలను ఏమాత్రం సహించబోమని స్పష్టం చేసిన ధర్మాసనం, కేసు తదుపరి విచారణను వాయిదా వేస్తూ సంబంధిత అంశాలపై పూర్తి వివరాలు సమర్పించాలని అధికారులను ఆదేశించింది.

# ఎల్ నినోకు సర్కార్ సన్నద్ధం

మెదటి పేజీ తరువాయి




హైదరాబాద్, జూలై 21 (మన ప్రజాప్రతినిధి): ప్రపంచ వ్యాప్తంగా వాతావరణంలో చోటు చేసుకుంటున్న ఎల్ నినో ప్రభావం తెలంగాణపై ప్రతికూల ప్రభావం చూపకుండా ఉండేందుకు రాష్ట్ర ప్రభుత్వం దూరదృష్టితో సమగ్ర కార్యాచరణ ప్రణాళికను అమలు చేస్తోందని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తెలిపారు. హైదరాబాద్‌లోని రవీంద్ర భారతిలో ప్రణాళికా శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "పసిఫిక్ మహాసముద్రంలో ఉష్ణోగ్రతల పెరుగుదల నుంచి తెలంగాణ సంసిద్ధత వరకు" అంశంపై రాష్ట్రస్థాయి అవగాహన సదస్సులో మంత్రి మహమ్మద్ అజారుద్దీన్‌తో కలిసి ఆయన పాల్గొని మాట్లాడారు. ఎల్ నినో ప్రభావంపై కేవలం ప్రభుత్వ స్థాయిలో చర్యలు తీసుకోవడం మాత్రమే కాకుండా గ్రామీణ స్థాయి వరకు ప్రజల్లో పూర్తి అవగాహన కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని భట్టి విక్రమార్క పేర్కొన్నారు. వేల కిలోమీటర్ల దూరంలోని పసిఫిక్ మహాసముద్రంలో జరిగే ఉష్ణోగ్రతల మార్పులు తెలంగాణలోని వర్షపాతం, చెరువులు, వాగులు, వ్యవసాయంపై చూపే ప్రభావాన్ని శాస్త్రీయంగా విశ్లేషించి ముందస్తు కార్యాచరణ రూపొందిస్తున్నామని తెలిపారు. వ్యక్తిగత, కుటుంబ, గ్రామ, మండల, జిల్లా స్థాయిల్లో ప్రజలు సంసిద్ధంగా ఉండేలా చైతన్యం తీసుకురావాలని అధికారులకు సూచించారు. వర్షాభావ పరిస్థితులు ఏర్పడినా రైతులు నష్టపోకుండా తక్కువ నీటితో సాగు చేసే ప్రత్యామ్నాయ పంటలను ప్రోత్సహిస్తున్నామని ఉప ముఖ్యమంత్రి చెప్పారు. తాగునీరు, సాగునీరు, పశువులు, పక్షులు, అటవీ జీవుల అవసరాలను దృష్టిలో ఉంచుకుని ప్రత్యేక ప్రణాళికలు సిద్ధం చేస్తున్నట్లు వెల్లడించారు. ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు కూడా వాతావరణ మార్పులపై అప్రమత్తంగా ఉండాలని, అవగాహన కార్యక్రమాలను మరింత విస్తరించాలని సూచించారు. విద్యుత్ వినియోగంలో వస్తున్న మార్పులను దృష్టిలో ఉంచుకుని రాష్ట్ర ప్రభుత్వం సమర్థవంతమైన విద్యుత్ నిర్వహణ విధానాన్ని అమలు చేస్తోందని భట్టి విక్రమార్క తెలిపారు. పగటి సమయంలో లభించే సౌర విద్యుత్‌ను గరిష్ఠంగా వినియోగించడం ద్వారా ప్రభుత్వంపై, ప్రజలపై పడే ఆర్థిక భారాన్ని తగ్గిస్తున్నామని చెప్పారు. అవసరాలకు అనుగుణంగా థర్మల్ విద్యుత్‌ను సమర్థంగా వినియోగిస్తూ విద్యుత్ గ్రిడ్ స్థిరత్వాన్ని కాపాడుతున్నామని వివరించారు. ఎల్ నినో ప్రభావంతో వర్షాకాలంలోనూ వేసవి తరహాలో విద్యుత్ డిమాండ్ పెరుగుతోందని ఉప ముఖ్యమంత్రి పేర్కొన్నారు. ఫ్యాన్లు, శీతలీకరణ పరికరాలు, బోర్‌వెల్లు, ఎత్తిపోతల మోటార్ల వినియోగం పెరగడంతో విద్యుత్ అవసరం గణనీయంగా అధికమైందన్నారు. ఈ పరిస్థితులను ముందుగానే అంచనా వేసి అవసరమైన విద్యుత్ ప్రణాళికలను సిద్ధం చేయడంలో తెలంగాణ ముందంజలో ఉందని తెలిపారు. సమాజంలో చైతన్యం పెంపొందించేందుకు ఇటువంటి అవగాహన సదస్సులు ఎంతో అవసరమని భట్టి విక్రమార్క అన్నారు. భవిష్యత్తులో జిల్లాల వారీగా కూడా ఈ కార్యక్రమాలను నిర్వహించి ప్రజలను భాగస్వాములను చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మంత్రి మహమ్మద్ అజారుద్దీన్, ఇంధన శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నవీన్ మిట్టల్, ప్రణాళికా శాఖ కార్యదర్శి గౌరవ్ ఉప్పల్, పలువురు ఐఏఎస్ అధికారులు, వివిధ శాఖల ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# ధర్మారంలో కేటీఆర్‌కు ఘన స్వాగతం

మెదటి పేజీ తరువాయి



ధర్మారం, జూలై 21 (మనప్రజాప్రతినిధి): మంచిర్యాల జిల్లా లక్షెట్టిపేటలో నిర్వహించనున్న రైతు సదస్సుకు బయలుదేరిన బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్‌కు మార్గమధ్యంలో ధర్మారం వద్ద పార్టీ నాయకులు, కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. పెద్ద సంఖ్యలో తరలివచ్చిన బీఆర్ఎస్ శ్రేణులు నినాదాలతో ఆయనకు ఆత్మీయంగా స్వాగతం అందించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్ ఆధ్వర్యంలో కేటీఆర్‌కు ఘన స్వాగతం లభించింది. ధర్మపురి నియోజకవర్గానికి చెందిన పార్టీ నాయకులు, కార్యకర్తలు పూలమాలలు వేసి ఆయనను సత్కరించారు. పార్టీ జెండాలతో భారీగా తరలివచ్చిన కార్యకర్తలు ఉత్సాహంగా స్వాగత కార్యక్రమంలో పాల్గొన్నారు. లక్షెట్టిపేటలో నిర్వహించే రైతు సదస్సులో రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, వ్యవసాయ రంగ పరిస్థితులు, ప్రభుత్వ విధానాలపై కేటీఆర్ ప్రసంగించనున్నట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. రైతులతో ప్రత్యక్షంగా మాట్లాడి వారి అభిప్రాయాలను తెలుసుకునే కార్యక్రమాన్ని కూడా నిర్వహించనున్నట్లు సమాచారం. ధర్మారం వద్ద స్వాగతం సందర్భంగా పార్టీ నాయకులు కేటీఆర్‌తో కొద్దిసేపు సమావేశమై స్థానిక రాజకీయ పరిస్థితులు, ప్రజా సమస్యలపై చర్చించినట్లు తెలిసింది. రైతు సదస్సు విజయవంతం చేసేందుకు పార్టీ శ్రేణులు సమన్వయంతో పనిచేయాలని ఈ సందర్భంగా నాయకులు పిలుపునిచ్చారు. రైతు సదస్సుకు వెళ్లే మార్గంలో పలు ప్రాంతాల్లో కూడా కేటీఆర్‌కు పార్టీ కార్యకర్తలు స్వాగతం పలికారు. సభకు పెద్ద ఎత్తున రైతులు, పార్టీ నాయకులు హాజరుకానున్న నేపథ్యంలో అవసరమైన ఏర్పాట్లను పార్టీ శ్రేణులు పూర్తి చేశాయి. ధర్మారం స్వాగత కార్యక్రమంలో మాజీ మంత్రి కొప్పుల ఈశ్వర్‌తో పాటు ధర్మపురి నియోజకవర్గానికి చెందిన పలువురు నాయకులు, ప్రజాప్రతినిధులు, బీఆర్ఎస్ కార్యకర్తలు పాల్గొన్నారు. రైతు సదస్సు ద్వారా వ్యవసాయ రంగానికి సంబంధించిన పలు అంశాలపై పార్టీ తన అభిప్రాయాలను ప్రజల ముందుంచనున్నట్లు నాయకులు తెలిపారు.

# 260 మంది విద్యార్థులకు సత్కారం

మెదటి పేజీ తరువాయి



మంత్రి నారాయణ మాట్లాడుతూ ఏ రంగంలోనైనా విజయం సాధించాలంటే కష్టపడి పనిచేయడం, క్రమశిక్షణ, పట్టుదల అత్యంత ముఖ్యమని విద్యార్థులకు సూచించారు. లక్ష్యాన్ని నిర్దేశించుకుని నిరంతర శ్రమతో ముందుకు సాగితే ఉన్నత శిఖరాలను చేరుకోవడం సాధ్యమవుతుందని చెప్పారు. రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగంలో అమలు చేస్తున్న సంస్కరణలు, విద్యార్థులకు కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని మంత్రి కోరారు. నాణ్యమైన విద్యతో పాటు నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారిస్తే భవిష్యత్తులో దేశ అభివృద్ధికి తోడ్పడే ఉత్తమ పౌరులుగా ఎదగవచ్చని పేర్కొన్నారు. ప్రతిభను ప్రోత్సహించడం ద్వారా మరింత మంది విద్యార్థులు ఉత్తమ ఫలితాలు సాధించేందుకు ప్రేరణ లభిస్తుందని మంత్రి తెలిపారు. విద్యార్థుల విజయాల వెనుక తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ వారి సేవలను కొనియాడారు. కష్టానికి ప్రత్యామ్నాయం లేదని, సమయపాలన, క్రమశిక్షణ, నిరంతర సాధనతోనే విజయాలు సాధ్యమవుతాయని మంత్రి విద్యార్థులకు సూచించారు. ఉన్నత లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం అంకితభావంతో కృషి చేయాలని పిలుపునిచ్చారు. షైనింగ్ స్టార్ అవార్డ్స్2026 కార్యక్రమంలో ప్రతిభ కనబరిచిన 260 మంది విద్యార్థులకు అవార్డులు, పతకాలు, నగదు బహుమతులు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, విద్యాసంస్థల ప్రతినిధులు, పలువురు ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

# యూఏఈతో ఏపీ భాగస్వామ్యం

**-ముఖ్యమంత్రి చంద్రబాబును కలిసిన అబ్దుల్లా అల్ మర్రీ**
**-ఆహార ఉత్పత్తుల విలువ గొలుసుకు ఒప్పందం**
**-అంతర్జాతీయ మార్కెట్లపై ప్రత్యేక దృష్టి**



అమరావతి, జూలై 21 (మనప్రజాప్రతినిధి): ఆంధ్రప్రదేశ్‌లో ఆహార ఉత్పత్తుల రంగ అభివృద్ధి, అంతర్జాతీయ పెట్టుబడుల ఆకర్షణ లక్ష్యంగా యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్‌తో రాష్ట్ర ప్రభుత్వం కీలక భాగస్వామ్యానికి శ్రీకారం చుట్టింది. యూఏఈ ఆర్థిక, పర్యాటక శాఖ మంత్రి అబ్దుల్లా బిన్ తౌక్ అల్ మర్రీ మంగళవారం సచివాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుతో భేటీ అయ్యారు. రాష్ట్రంలో ఆహార ఉత్పత్తుల విలువ గొలుసు ఏర్పాటు, ఎగుమతుల విస్తరణపై ఇరు వర్గాలు విస్తృతంగా చర్చించాయి. ఈ ఏడాది దావోస్ పర్యటన సందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ఆహార ఉత్పత్తుల సముదాయం ఏర్పాటు చేయడానికి యూఏఈ సంసిద్ధత వ్యక్తం చేసిన నేపథ్యంలో మంగళవారం జరిగిన సమావేశానికి ప్రాధాన్యం ఏర్పడింది. యూఏఈ ప్రతినిధుల బృందంతో జరిగిన సుదీర్ఘ చర్చల అనంతరం ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం, యునైటెడ్ అరబ్ ఎమిరేట్స్ మధ్య భాగస్వామ్య ఒప్పందం కుదిరింది. ఈ ఒప్పందం ద్వారా మామిడి, అరటి, కోకోతో పాటు రాష్ట్రంలో ఉత్పత్తి అయ్యే వివిధ ఉద్యాన పంటలకు అంతర్జాతీయ మార్కెట్లలో మెరుగైన అవకాశాలు కల్పించేలా విలువ గొలుసు వ్యవస్థను అభివృద్ధి చేయాలని నిర్ణయించారు.



ఉత్పత్తుల నాణ్యత, నిల్వ, శుద్ధి, ప్యాకేజింగ్, రవాణా, ఎగుమతుల వరకు సమగ్ర వ్యవస్థను ఏర్పాటు చేసి రైతులకు అధిక ఆదాయం అందేలా చర్యలు చేపట్టనున్నారు. ఆహార శుద్ధి పరిశ్రమల అభివృద్ధి, పెట్టుబడుల ప్రోత్సాహం, ఎగుమతుల పెంపు ద్వారా రాష్ట్ర ఆర్థికాభివృద్ధికి ఊతమివ్వడమే ఈ భాగస్వామ్య ఒప్పందం ప్రధాన ఉద్దేశమని అధికారులు తెలిపారు. ఉద్యాన పంటల ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్లలో డిమాండ్ పెంచడంతో పాటు రైతులకు స్థిరమైన మార్కెట్ అవకాశాలు కల్పించేందుకు ఈ ప్రణాళిక దోహదపడుతుందని పేర్కొన్నారు. సమావేశంలో రాష్ట్ర పరిశ్రమలు, ఆహార శుద్ధి రంగాల అభివృద్ధికి అవసరమైన మౌలిక సదుపాయాలు, పెట్టుబడి అవకాశాలు, పరస్పర సహకారంపై కూడా చర్చించారు. యూఏఈ పెట్టుబడులతో రాష్ట్రంలో ఆహార శుద్ధి రంగానికి కొత్త అవకాశాలు లభిస్తాయని, ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో మంత్రి టీజీ భరత్, ఆహార శుద్ధి, పరిశ్రమలు, ఆర్థికాభివృద్ధి మండలి ఉన్నతాధికారులు, యూఏఈ ప్రతినిధుల బృందం పాల్గొన్నారు. ఇరు దేశాల మధ్య ఏర్పడిన ఈ భాగస్వామ్యం ద్వారా ఆంధ్రప్రదేశ్ ఉద్యాన ఉత్పత్తులకు ప్రపంచ మార్కెట్లలో మరింత గుర్తింపు లభించడంతో పాటు రాష్ట్ర ఎగుమతుల విస్తరణకు కొత్త మార్గాలు ఏర్పడనున్నాయని అధికారులు ఆశాభావం వ్యక్తం చేశారు.

# బీసీ గురుకులాల తనిఖీలు పూర్తి చేయాలి




హైదరాబాద్, జూలై 21 (మనప్రజాప్రతినిధి): మహాత్మా జ్యోతిబా పూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల విద్యాసంస్థల సొసైటీ పరిధిలోని అన్ని గురుకుల విద్యాసంస్థలను ఈ ఏడాది ఆగస్టు 30లోపు పూర్తిస్థాయిలో తనిఖీ చేయాలని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య, సురక్షిత వాతావరణం, మెరుగైన మౌలిక వసతులు కల్పించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. గురుకుల విద్యాసంస్థల నిర్వహణ, విద్యా ప్రమాణాలు, విద్యార్థుల సంక్షేమంపై రీజినల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మంత్రి సమగ్ర సమీక్ష నిర్వహించారు. గురుకుల విద్యాసంస్థల పనితీరును నిరంతరం పర్యవేక్షిస్తూ విద్యార్థులకు అత్యుత్తమ విద్యా వాతావరణం కల్పించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. ప్రతి రీజినల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్ వారానికి మూడు రోజులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ కనీసం ఆరు గురుకుల విద్యాసంస్థలను సందర్శించాలని ఆదేశించారు. ఆర్‌సీవోలు కేవలం తనిఖీలకే పరిమితం కాకుండా ప్రధాన కార్యాలయం, జిల్లా యంత్రాంగం, విద్యాసంస్థల మధ్య సమన్వయ బాధ్యతను సమర్థంగా నిర్వహించాలని స్పష్టం చేశారు. సొంత భవనాలు లేని గురుకుల విద్యాసంస్థలకు భూముల సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ అధికారులను ఆదేశించారు. ఇందుకోసం జిల్లా కలెక్టర్లతో సమన్వయం చేసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలని సూచించారు. ఏ నియోజకవర్గానికి అనుమతి పొందిన విద్యాసంస్థ అదే నియోజకవర్గంలో శాశ్వత భవనాన్ని ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. అద్దె భవనాలకు చెల్లించే మొత్తంలో ఆరు శాతం నిధులను భవనాల మరమ్మతులకు తప్పనిసరిగా వినియోగించేలా చూడాలని ఆదేశించారు. వర్షాభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ప్రతి గురుకులంలో వర్షపు నీటి సంరక్షణ వ్యవస్థలను సమర్థంగా అమలు చేయాలని మంత్రి సూచించారు. తల్లిదండ్రుల నుంచి వచ్చే ఫిర్యాదులు, సూచనలు, సలహాలను వెంటనే ప్రధాన కార్యాలయానికి తెలియజేసి సత్వర పరిష్కార చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. విద్యార్థులకు పాఠ్యాంశాల్లోనే కాకుండా క్రీడలు, కళలు, వ్యక్తిత్వ వికాసం వంటి రంగాల్లోనూ ప్రోత్సాహం అందించి సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ప్రతిభ కనబరిచే విద్యార్థులకు ప్రభుత్వం తరఫున ప్రత్యేక ప్రోత్సాహం అందిస్తామని తెలిపారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా మానసిక నిపుణులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని మంత్రి పొన్నం ప్రభాకర్ సూచించారు. విద్యార్థుల శారీరక, మానసిక ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఈ విద్యా సంవత్సరంలో ఎక్కడా ఆహార విషబాధ ఘటనలు జరగకుండా వంటశాలలు, ఆహార నాణ్యత, పరిశుభ్రతపై నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ప్రతి నెల కనీసం 15 గురుకుల విద్యాసంస్థలను తాను, కమిషనర్, కార్యదర్శి కలిసి ఆకస్మికంగా తనిఖీ చేస్తామని, నిర్లక్ష్యానికి తావులేదని హెచ్చరించారు. మూసీ గురుకుల విద్యాసంస్థకు సొంత భవనం నిర్మాణానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుందని మంత్రి వెల్లడించారు. విద్యార్థులతో విస్తృత స్థాయిలో మొక్కలు నాటించి వాటి సంరక్షణ బాధ్యతను కూడా వారికి అప్పగించాలని సూచించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో బీసీ సంక్షేమ శాఖ కమిషనర్ బాలమాయాదేవి, గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బడుగు సైదులు, డిప్యూటీ కార్యదర్శులు, రీజినల్ కోఆర్డినేటింగ్ ఆఫీసర్లు పాల్గొన్నారు.

# వజ్రం చోరీ.. జైలుశిక్ష

**-నోటిలో దాచి వజ్రం అపహరించిన ఇద్దరు భారతీయులు**
**-చాంగీ విమానాశ్రయంలో అరెస్టు చేసిన పోలీసులు**
**-రెండేళ్ల జైలుశిక్ష విధించిన సింగపూర్ కోర్టు**



సింగపూర్, జూలై 21 (మనప్రజాప్రతినిధి): సింగపూర్‌లో విలువైన వజ్రాన్ని చోరీ చేసిన కేసులో ఇద్దరు భారతీయులకు స్థానిక కోర్టు జైలుశిక్ష విధించింది. చైనాటౌన్‌లోని ఓ నగల దుకాణం నుంచి సుమారు లక్షన్నర డాలర్ల విలువైన వజ్రాన్ని అపహరించిన కేసులో నిందితులను పోలీసులు అరెస్టు చేయగా, విచారణ అనంతరం శిక్ష ఖరారు చేశారు. ఈ ఘటన సింగపూర్‌లో సంచలనంగా మారింది. దర్యాప్తు వివరాల ప్రకారం, 41 ఏళ్ల మంగ్రోలియా మనోజ్‌కుమార్ కుర్జీబాయ్, 30 ఏళ్ల సెరాసియా మిలన్ రామినిక్‌భాయ్ ముందస్తుగా పథకం రచించి ఈ చోరీకి పాల్పడ్డారు. సూరత్‌లో అసలు వజ్రాన్ని పోలిన 4.95 క్యారెట్ల నకిలీ వజ్రాన్ని తయారు చేయించి, దానిని నోటిలో దాచుకుని సింగపూర్‌కు వెళ్లినట్లు అధికారులు గుర్తించారు. చైనాటౌన్‌లోని నగల దుకాణానికి వెళ్లిన ఇద్దరూ కొనుగోలు చేస్తున్నట్లు నటిస్తూ సిబ్బందిని మాటల్లో పెట్టారు. ఈ సమయంలో నకిలీ వజ్రాన్ని బయటకు తీసి, అసలు వజ్రంతో చాకచక్యంగా మార్చినట్లు దర్యాప్తులో వెల్లడైంది. ఒకరు దుకాణ సిబ్బంది దృష్టి మరల్చగా, మరొకరు అసలు వజ్రాన్ని నోటిలో దాచుకుని అక్కడి నుంచి బయటకు వెళ్లిపోయినట్లు అధికారులు తెలిపారు. చోరీ అనంతరం జూలై 19న సింగపూర్‌లోని చాంగీ విమానాశ్రయం ద్వారా దేశం విడిచి వెళ్లేందుకు ఇద్దరూ ప్రయత్నించారు. అయితే దుకాణంలో వజ్రం మాయమైనట్లు గుర్తించిన సిబ్బంది వెంటనే పోలీసులకు సమాచారం అందించడంతో అప్రమత్తమైన అధికారులు విమానాశ్రయంలో నిఘా ఏర్పాటు చేశారు. చాంగీ విమానాశ్రయం మూడో టెర్మినల్‌లో వలస తనిఖీల కోసం వేచి ఉన్న సమయంలో నిందితులను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. తనిఖీల్లో మిలన్ రామినిక్‌భాయ్ వద్ద ఉన్న సంచిలో అసలు వజ్రాన్ని స్వాధీనం చేసుకున్నారు. అనంతరం ఇద్దరినీ కోర్టులో హాజరుపరచగా, కేసు విచారణ చేపట్టింది. విచారణలో నిందితులు పథకం ప్రకారమే చోరీకి పాల్పడినట్లు తేలడంతో స్థానిక కోర్టు మంగ్రోలియా మనోజ్‌కుమార్ కుర్జీబాయ్‌కు రెండేళ్ల జైలుశిక్ష విధించింది. మరో నిందితుడు సెరాసియా మిలన్ రామినిక్‌భాయ్‌కు కూడా శిక్ష ఖరారు చేసింది. చాకచక్యంగా నకిలీ వజ్రంతో అసలు వజ్రాన్ని మార్చేందుకు చేసిన ప్రయత్నం చివరకు విమానాశ్రయంలోనే విఫలమై జైలుపాలయ్యారు.

# హైకోర్టులో సర్పంచ్ కోండి రాజలక్ష్మి,స్వామి కి ఊరట



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూలై 21:చేగుంట మండలం పొలంపల్లి గ్రామ సర్పంచ్ కొండి రాజ్యలక్ష్మిస్వామి ని పదవి నుంచి తొలగిస్తూ మెదక్ జిల్లా కలెక్టర్ ప్రతిమ సింగ్ జారీచేసిన ఉత్తర్వులపై హైకోర్టు స్టే ఇచ్చింది. కోండి రాజ్యలక్ష్మి స్వామి సర్పంచ్ గా యథావిధిగా విధులు కొనసాగించాలని కోర్టు ఆదేశించినట్లు అడ్వకేట్ నరేశ్ తెలిపారు. తనను సస్పెండ్ చేస్తూ జారీ చేసిన ఉత్తర్వులను సవాలు చేస్తూ ఆమె హైకోర్టును ఆశ్రయించగా, విచారణ అనంతరం విధులు కొనసాగించేందుకు అనుమతిస్తూ ఉత్తర్వులు జారీ చేసిందని తెలిపారు.

# చేగుంట లో ఘనంగా మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలు



మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జూలై 21:చేగుంట పట్టణ కేంద్రం లోని గాంధీ విగ్రహం వద్ద అఖిల భారత కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే జన్మదిన వేడుకలను చేగుంట మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘనంగా నిర్వహించారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు వడ్ల నవీన్ కుమార్ సమక్షంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ సి హెచ్ శ్రీనివాస్ రెడ్డి,టీపిసిసి జనరల్ సెక్రటరీ శంబూల శ్రీకాంత్ గౌడ్,నాయకులు కేక్ కట్ చేసి ఖర్గేకు జన్మదిన శు భాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ మల్లికార్జున ఖర్గే దేశ రాజకీయాల్లో సుదీర్ఘ అనుభవం కలిగిన నాయకుడిగా ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తున్నారని అన్నారు. ఆయన సేవలు కాంగ్రెస్ పార్టీకి, దేశ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నాయని కొనియాడారు. ఖర్గే మరెన్నో సంవత్సరాలు ప్రజలకు సేవ చేసేలా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులుమసాయిపేట్ శ్రీనివాస్, మార్కెట్ కమిటీ చైర్మన్ తాడేం వెంగళ్ రావు,దౌల్తాబాద్ మార్కెట్ కమిటీ చైర్మన్ కనకయ్యా యాదవ్,మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు, వివిధ గ్రామాల సర్పంచ్ లు, ఉపసర్పంచ్ లు,కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, వార్డు సభ్యులు పాల్గొన్నారు.

## జనగామ బీఆర్ఎస్ పట్టణ నాయకుడు కదిరె రాజశేఖర్ రెడ్డి,తండ్రి మృతి..

## వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. జనగామ బీఆర్ఎస్ పట్టణ నాయకుడు కదిరె రాజశేఖర్ రెడ్డి,తండ్రి కదిరె బాల్ రెడ్డి,అనారోగ్యంతో మృతి చెందారు. మంగళవారం విషయం తెలుసుకున్న జనగామ ఎమ్మెల్యే డాక్టర్ పల్లా రాజేశ్వర్ రెడ్డి,వారి నివాసానికి చేరుకుని బాల్ రెడ్డి,భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులర్పించారు.అనంతరం రాజశేఖర్ రెడ్డి తో పాటు వారి కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామర్శించి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

# స్కూల్‌లో నిలిచిన నీటిని జేసీబీతో డ్రైనేజీ మరమ్మతు చేయించిన సర్పంచ్ స్రవంతి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దిన పత్రిక మెదక్ జిల్లా చేగుంట జులై 21: చేగుంట పట్టణం లోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో మురుగు నీరు, వర్షపు నీరు పడడంతో విద్యార్థులకు తీవ్ర ఇబ్బందులు గురవుతున్నారని విషయం తెలుసుకున్న పట్టణ సర్పంచ్ సంద్రుగు స్రవంతి సతీష్ వెంటనే స్పందించి జేసీబీ సహాయంతో డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరిచారు. స్థానికులు సమస్యను సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లగానే, ఆమె హుటాహుటిన పాఠశాల వద్దకు చేరుకుని దెబ్బతిన్న డ్రైనేజీ వ్యవస్థను స్వయంగా పరిశీలించారు. పిల్లలకు ఇబ్బంది కలగకుండా తక్షణమే చర్యలు చేపట్టాలని సిబ్బందిని ఆదేశించారు.జేసీబీని రప్పించి కాలువలో పేరుకుపోయిన చెత్త, మట్టిని తొలగించి, నీటి ప్రవాహానికి అడ్డంకులు లేకుండా చేశారు. డ్రైనేజీ మరమ్మతు పనులు పూర్తి చేయించడంతో పాఠశాల ఆవరణలో నిలిచిన నీరు మొత్తం బయటకు వెళ్లిపోయింది."పిల్లల చదువుకు ఎలాంటి ఆటంకం కలగకూడదు. ప్రతి వర్షానికి ఇలాంటి సమస్య రాకుండా శాశ్వత పరిష్కారం చూపిస్తాం" అని సర్పంచ్ స్రవంతి సతీష్ తెలిపారు.సర్పంచ్ తక్షణ స్పందనపై ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, స్థానికులు హర్షం వ్యక్తం చేస్తూ కృతజ్ఞతలు తెలిపారు.

# దర్జాగా మొరం దందా రోజురోజుకు మాయమవుతున్న బుట్టలు

**-మొరం మాఫియా కన్ను గుట్టలపై పడింది ఎక్కడ గుట్టలు కనిపిస్తే చాలు అక్కడ దేగల్లా వాలిపోతున్నారు**



మునిపల్లి మండల రిపోర్టర్ జూలై 20//(మన ప్రజాప్రతినిధి తెలుగు దినపత్రిక):సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం మండలంలోని కంకోల్ గ్రామ శివారులో గల ప్రభుత్వ అసైన్మెంట్ పోరంబోకు గుట్టలు భూముల నుండి రాత్రి పగలు తేడా లేకుండా అక్రమ మైనింగ్ ఎర్రమట్టి దందా చేస్తున్న కంకోల్ గ్రామం నివాసులు వారి ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారు ఈ విషయాన్ని స్థానిక ఎమ్మార్వో రంగారావు దృష్టికి తీసుకెళ్లగా జెసిబి టిప్పర్ల యజమానులను అక్రమ మట్టి రవాణా చేయరాదని చెప్పడం జరిగింది కానీ వారు అక్రమ మైనింగ్ మట్టి రవాణా సదాశివపేట సంగారెడ్డి పటాన్చెరువు వరకు కంకోల్ గుట్ట నుండి అక్రమ మట్టి రవాణా చేసి సొమ్ము పోగేసుకుంటున్నారు మట్టి రావణ చేస్తున్న స్థలానికి మండల విలేకరులు పోయి ఫోటోలు తియ్యగా అక్రమ మట్టి రవాణా చేస్తున్న కంకోల్ గ్రామస్తులు విలేకరులపై దురుసుగా ప్రవర్తించి దుర్భాషలాడుచున్నారు ఈ అక్రమ రవాణా చేస్తున్న వారిపై జిల్లా మైనింగ్ అధికారుల ఆర్డీవో సందర్శించి వన్యప్రాణుల సంరక్షణ అడవి జంతువుల రక్షణకై ఈ అక్రమ మట్టి మైనింగ్ చేస్తున్న వారిపై చట్టపరమైన చర్యలు తీసుకొని జెసిబి లారీల ఓనర్లపై శిక్షపడే విధంగా చేయగలరని గ్రామస్తులు జంతు ప్రేమికులు కోరుచున్నారు

# కొమురవెల్లి మండల కేంద్రంలో SIR కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసిన కొమ్మూరి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం :జనగామ నియోజక వర్గం.కొమురవెల్లి మండల కేంద్రంలో నిర్వహిస్తున్న SIR (ప్రత్యేక ఓటరు జాబితా సవరణ) కార్యక్రమాన్ని జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,ఆకస్మికంగా సందర్శించి తనిఖీ చేశారు.కార్యక్రమం నిర్వహణ తీరును క్షుణ్ణంగా పరిశీలించిన ఆయన,బూత్ లెవెల్ ఏజెంట్లు,పార్టీ నాయకులు,కార్యకర్తలతో మాట్లాడి పలు సూచనలు చేశారు.ఈ సందర్భంగా కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,మాట్లాడుతూ, ప్రజాస్వామ్యానికి ఓటే పునాది అని,అర్హత కలిగిన ఒక్క ఓటరు కూడా ఓటరు జాబితా నుండి మినహాయించ్ బడకుండా ప్రతి కాంగ్రెస్ కార్యకర్త బాధ్యతగా పనిచేయాలని సూచించారు.ఇంటింటికీ వెళ్లి ఓటరు జాబితాను పరిశీలిస్తూ కొత్త ఓటర్ల నమోదు,మార్పులు,చేర్పులు,తొలగింపులకు సంబంధించిన దరఖాస్తులను సకాలంలో పూర్తి చేయాలని ఆదేశించారు.అదేవిధంగా గ్రామ శాఖ అధ్యక్షులు,బూత్ లెవెల్ ఏజెంట్లు,మండల నాయకులు,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ ప్రతి అర్హుడి ఓటు హక్కును కాపాడేందుకు కృషి చేయాలని సూచించారు. SIR కార్యక్రమాన్ని అత్యంత బాధ్యతగా తీసుకొని ప్రజల్లో విస్తృత అవగాహన కల్పిస్తూ విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.ఆకస్మిక తనిఖీ సందర్భంగా కార్యక్రమం నిర్వహణపై సంతృప్తి వ్యక్తం చేసిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,ఇదే ఉత్సాహంతో పార్టీ నాయకులు, కార్యకర్తలు నిరంతరం ప్రజల్లో ఉండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేయాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కొమురవెల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మహాదేవుని శ్రీనివాస్ మరియు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,గ్రామ శాఖ అధ్యక్షులు,బూత్ లెవెల్ ఏజెంట్లు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 26వ తేదీన కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవం



మనప్రజాప్రతినిధి దినపత్రిక, కొమురవెల్లి, జనగామ నియోజకవర్గం: జనగామ నియోజకవర్గం. చేర్యాల మండల కేంద్రంలో బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్ మాట్లాడుతూ ఈనెల 26వ తేదీన శ్రీ కొమురవెల్లి మల్లికార్జున స్వామి దేవస్థానం అభివృద్ధి చెందాలని ఆలోచనతో కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి కిషన్ రెడ్డి,కొమురవెల్లి రైల్వే స్టేషన్ ప్రారంభోత్సవ ఆహ్వాన పత్రాలను పంపించడం జరిగింది. దానిలో భాగంగా మంగళవారం రోజున చేర్యాల పట్టణ కేంద్రంలో మున్నూరు కాపు అధ్యక్షుడు మాజీ ఎంపీపీ మేడిశెట్టి శ్రీధర్ కి అదేవిధంగా యాదవ సంగం కుల పెద్దలైన అందే బీరయ్య,ఒగ్గు రాజు మరియు నరేష్, వైశ్య సంఘం కుల పెద్దలు గంప రాజు, మరియు బచ్చు మురళి,సంతోష్, పద్మశాలి సంఘం నాయకులు సందీప్, మరియు వర్తక వాణిజ్య సంఘం పెద్దలకు అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు పోతుగంటి రామదాసు,బిజెపి పట్టణ ప్రధాన కార్యదర్శి పంగ సిద్దులు మరియు అవుశర్ల నర్సింలు,తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల పట్టణంలో SIR ప్రక్రియను క్షేత్రస్థాయిలో పరిశీలించిన కొమ్మూరి



మన ప్రజా ప్రతినిధి దినపత్రిక,చేర్యాల, జనగామ నియోజకవర్గం:జనగామ నియోజకవర్గం. చేర్యాల పట్టణ కేంద్రంలో SIR(ప్రత్యేక సమగ్ర ఓటర్ సవరణ) కార్యక్రమంలో భాగంగా జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్ రెడ్డి,మంగళవారం రోజున చేర్యాల పట్టణంలో క్షేత్ర స్థాయిలో జరుగుతున్న ప్రక్రియను పరిశీలించడం జరిగింది.పట్టణంలోని ఐదవ,ఏడవ వార్డుల్లో పర్యటించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరు తమ ఓటును కోల్పోకుండా చూడాలని బిఎల్ఎ, లకు సూచించడం జరిగింది.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పద్మయ్య నివాసంలో మిత్రులు పరామర్శించారు



మనప్రజాప్రతినిధి//దుబ్బాక: దుబ్బాక నియోజకవర్గం సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలంలోని దుంపలపల్లి గ్రామానికి చెందిన పర్స పద్మయ్యను తన చిన్ననాటి ప్రాణ మిత్రులు మంగళవారం సిద్దిపేటలోని పద్మయ్య నివాసంలో మిత్రులు పరామర్శించారు. అనారోగ్యంతో చికిత్స పొందుతున్న ఆయన ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, ధైర్యంగా ఉండాలని సూచించారు.ఈ సందర్భంగా కేఆర్ భీమసేన, ర్యాకం శ్రీరాములు, జీడిపల్లి రవి, ఆస బాబు మాట్లాడుతూ... పర్స పద్మయ్య త్వరలోనే సంపూర్ణ ఆరోగ్యంతో కోలుకుని మునుపటిలాగే అందరిలో ఒకరిగా చురుకుగా తిరుగుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఆయన త్వరగా కోలుకోవాలని ఆకాంక్షిస్తూ, ఎల్లప్పుడూ తమ అండదండలు ఉంటాయని భరోసా ఇచ్చారు.

# భారీ వర్షంలోనూ జర్నలిస్టుల గర్జన...
# అక్రిడిటేషన్ కార్డుల జాప్యంపై "చలో కలెక్టరేట్"




మనప్రజాప్రతినిధి//రాజన్న సిరిసిల్ల జూలై,21:అర్హులైన వర్కింగ్ జర్నలిస్టులకు అక్రిడిటేషన్ కార్డుల మంజూరులో జరుగుతున్న తీవ్ర జాప్యానికి నిరసనగా రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్స్ ( టీయూడబ్ల్యూజే-హెచ్143) ఆధ్వర్యంలో చేపట్టిన "చలో కలెక్టరేట్" ఆందోళన కార్యక్రమం విజయవంతమైంది. జిల్లా నలుమూలల నుంచి తరలివచ్చిన ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు.యూనియన్ జిల్లా అధ్యక్షులు లాయక్ పాషా, ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు ప్రవీణ్ కుమార్, ప్రధాన కార్యదర్శి సామల గట్టు నాయకత్వంలో ఈ నిరసన కార్యక్రమం జరిగింది.జర్నలిస్టుల ప్రధాన ఆవేదనలు & డిమాండ్లు అక్రిడిటేషన్ కార్డులను నెలల తరబడి పెండింగ్‌లో ఉంచడం వల్ల జర్నలిస్టులు ప్రభుత్వ సంక్షేమ పథకాలు, ప్రయాణ సౌకర్యాలు మరియు అధికారిక గుర్తింపునకు దూరమవుతున్నారు.బస్సు పాస్ సమస్యలు: కార్డులు లేకపోవడం వల్ల ఆరు నెలల వ్యవధిలోనే ఆరుసార్లు బస్సు పాస్‌లను రెన్యువల్ చేయించుకోవాల్సి రావడం జర్నలిస్టు సమాజాన్ని అవమానించడమేనని నాయకులు మండిపడ్డారు.ప్రజాస్వామ్యంలో ప్రజలకు, ప్రభుత్వానికి వారధిగా నిలిచే జర్నలిస్టులను రోడ్డెక్కించడం సరైంది కాదని, వెంటనే అర్హులందరికీ పారదర్శకంగా కార్డులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. లేకపోతే ఆందోళనను మరింత ఉధృతం చేస్తామని హెచ్చరించారు.మారుమోగిన కలెక్టరేట్ ప్రాంగణంనిరసన సందర్భంగా జర్నలిస్టులు చేసిన "జై తెలంగాణ", "వుయ్ వాంట్ జస్టిస్", "అర్హులైన ప్రతి జర్నలిస్టుకు అక్రిడిటేషన్ కార్డు ఇవ్వాలి" అనే నినాదాలతో కలెక్టరేట్ పరిసరాలు మారుమోగాయి.అధికారి హామీ విరమణ:జర్నలిస్టులు కలెక్టరేట్ ఎదుట ధర్నా చేస్తున్న విషయం తెలుసుకున్న కలెక్టరేట్ అధికారి అక్కడికి చేరుకుని జర్నలిస్టు నాయకుల నుంచి వినతిపత్రం స్వీకరించారు. అక్రిడిటేషన్ కార్డుల సమస్యను వెంటనే జిల్లా కలెక్టర్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి తగిన కృషి చేస్తానని అధికారి హామీ ఇవ్వడంతో జర్నలిస్టులు తమ ఆందోళనను తాత్కాలికంగా విరమించారు.ఈ కార్యక్రమంలో వివిధ మండలాల ప్రెస్ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శులు, సీనియర్ జర్నలిస్టులు మరియు ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ప్రతినిధులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# జీవించేహక్కు కొరకు ఉద్యమించాలి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక మేడ్చల్ :ముఖ్య అతిథులుగా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గసభ్యులు వి.ఎస్.బోసు, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై మల్లేష్, ఐ.ఎఫ్.టి.యు. పి శివబాబుల పిలుపు.సిపిఐ దర్శనం యాదగిరి మరియు సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ మారేపల్లి సురేందర్ అధ్యక్షతన బాలాజీనగర్, సిపిఐ కాలనీ, జ్యోతినగర్ కాలనీ, భజరంగ్ దళ్ కాలనీ, కీసర బండ్లగూడలోని విఆర్ఆర్ హోమ్స్ లలో జరిగిన 11 వ రోజు పాదయాత్రలు.డంపింగ్ యార్డు ప్రమాద తీవ్రతను తెలియజేస్తూ సిపిఐ కాలనీ, జ్యోతినగర్ కాలనీ, భజరంగ్ దళ్ కాలనీ, నందమూరి నగర్, బండ్లగూడ, విఆర్ఆర్ హోమ్స్ కాలనీలలో 2026, జూలై-21, మంగళవారం రోజు సిపిఐ దర్శనం యాదగిరి మరియు సిపిఐ(ఎం.ఎల్) న్యూడెమోక్రసీ మారెపల్లి సురేందర్ అధ్యక్షతన డంపింగ్ యార్డుకు వ్యతిరేకంగా జవహర్ నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటకమిటి ఆధ్వర్యంలో 11 వ రోజు పాదయాత్రాలు జరిగాయి. ఈ కార్యక్రమంలో చైర్మన్ షేక్ షావలి, ముఖ్య అతిథితులుగా హాజరైన సిపిఐ రాష్ట్ర కార్యదర్శ వర్గ సభ్యులు వి.ఎస్.బోసు, ఏ.ఐ.ఎఫ్.టి.యు. వై మల్లేష్, ఐ.ఎఫ్.టి.యు. పి.శివబాబు ప్రసంగిస్తూ భారత రాజ్యాంగకల్పించిన మంచిది ఆరోగ్య భద్రతతో కూడిన జీవించే హక్కు కొరకు జరుగుతున్న పోరాటంలో జవహర్ డంపింగ్ యార్డు ప్రభావిత ప్రాంతాల బాదిత ప్రజానీకం డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాటంలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. సిపిఐ తోటపల్లి శంకర్, ఏఐటియుసి అంబాల ఎల్లయ్య, ఎం.ఆశోక్ చారి, సిపిఐ నిమ్మల నర్సింహ్మ, షేక్ అజీస్, కె.నాగరాజు,వి. రవినాయక్, గిరిజన సమాఖ్య వి.స్వరూప, దేవరపల్లి మల్లిక, కొదాస్ జయమ్మ, మాజీ ఉపసర్పంచ్ రావల్ కోల్ నర్సింహ్మ గౌడ్, సిపిఎం నగేష్, జె.వెంకటరమణ, పిఓడబ్ల్యూ(విముక్తి) పెర్క సునీత, టివిఐవి మబ్బుబాలు, పిఓడబ్ల్యూ జయసుధ, ఫాతిమా, సిఎంఎస్ అల్లూరి సావిత్రి, జర్నలిస్ట్ కొన్నెవేణు తదితరులు పాల్గొని, జీవించే హక్కులో బాగంగా యాప్రాల్ పరిధిలో గల డి.ఎన్.ఆర్.ఫంక్షన్ హాలులో 26 న పర్యావరణ పరిరక్షణ, గాలి,నీరు, నేలను విషతుల్యంగా మార్చిన డంపింగ్ యార్డు సమస్యపై జరుగుతున్న అవగాహన సదస్సును జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు.

## పిఆర్సి నివేదికను తెప్పించుకుని, వెంటనే అమలు చేయాలి
## డిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి డిమాండ్





మనప్రజాప్రతినిధి/ రాజన్నసిరిసిల్ల జూలై ,21:తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పిఆర్సి నివేదికను వెంటనే తెప్పించుకుని అమలు చేయాలని, అలాగే ఉపాధ్యాయుల వేతనాల నుండి వాటా తీసుకుంటు న్నందున హెల్త్ కార్డుల ద్వారా జరిగే ఆరోగ్య ఖర్చులపై ఎలాంటి పరిమితి విధించకూడదని,పెండింగ్ లో ఉన్న డి ఎ,లను ప్రకటించి బకాయిలను విడుదల చేయాలని డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి డిమాండ్ చేశారు...రాష్ట్ర కార్యదర్శి బి శ్యామ్ గారు మాట్లాడుతూబ్ 01.09.2004 కంటే ముందు నోటిఫికేషన్ వచ్చి,పరీక్ష నిర్వహించి ఫలితాలు వెల్లడించిన 2003 డీఎస్సీ ఉపాధ్యాయులకు పాత పెన్షన్ పథకం వర్తింప చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.....సిరిసిల్లలోని పద్మనాయక ఏసీ ఫంక్షన్ హాల్‌లలో డెమోక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా శాఖ ఐదవ వార్షిక కౌన్సిల్ సమావేశం సుదీర్ఘంగా జరిగింది. జిల్లా అధ్యక్షులు అవురం సుధాకర్ రెడ్డి మాట్లాడుతూ.. గత సంవత్సర కాలంగా జిల్లా శాఖ చేపట్టిన ప్రాతినిధ్యాలు, పరిష్కరించిన సమస్యలు మరియు భవిష్యత్తులో చేపట్టబోయే పోరాట కార్యక్రమాలను వివరించారు. అనంతరం ప్రధాన కార్యదర్శి వంగ తిరుపతి సభ్యత్వాలు, నిర్వహించిన కార్యక్రమాలు మరియు ఆదాయ-వ్యయాల నివేదికను ప్రవేశపెట్టగా, కౌన్సిల్ చర్చించి దాన్ని ఆమోదించింది.నూతన కమిటీ ఎన్నికఅనంతరం నూతన కార్యవర్గ ఎన్నికలు నిర్వహించారు. ఎన్నికల అధికారిగా డిటిఎఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు వైద్యుల రాజిరెడ్డి, పరిశీలకులుగా రాష్ట్ర కార్యదర్శి బి. శ్యామ్ వ్యవహరించి నూతన కమిటీని ఏ క గ్రీ వ ం గా ఎన్నుకున్నారు.అధ్యక్షులు: అవురం సుధాకర్ రెడ్డిప్రధాన కార్యదర్శి: వంగ తిరుపతిఉపాధ్యక్షులు: కె. కృష్ణారెడ్డి, ఎమ్. సుజాత, ఎమ్. చక్రపాణికార్యదర్శులు: కె. రాజేశం, బి. సంపత్ కుమార్, సిహెచ్. రవీందర్, ఎస్. అశోక్ఆడిట్ కమిటీ కన్వీనర్: జి. రాజేందర్ (సభ్యులు: జి. శ్రీనివాస్ యాదవ్, ఎమ్. ఎల్లయ్య)దీనితో పాటు 12 మందిని రాష్ట్ర కౌన్సిలర్లుగా (ఎ. రాజేశ్వరరావు, వై. ఉమారాణి, బి. సదానందం, ఎమ్.డి. సదానందం, ఆర్. రామేశ్వర్ రెడ్డి, డి. శ్రీహరి, ఎ. శంకర్, ఇ. సత్యనారాయణ, ఎమ్. విష్ణు ప్రసాద్, కె. సరేందర్, జి. లక్ష్మారెడ్డి, టి. సురేష్) ఎన్నుకున్నారు.నూతనంగా ఎన్నికైన బాధ్యులతో ఎన్నికల అధికారులు ప్రమాణస్వీకారం చేయించారు. తమపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు ఉపాధ్యాయులకు ధన్యవాదాలు తెలిపిన అధ్యక్ష, కార్యదర్శులు, రాబోయే రోజుల్లో ఉపాధ్యాయ విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం మరింత కృషి చేస్తామని స్పష్టం చేశారు.

## డ్రగ్స్, సైబర్ నేరాల నివారణలో విద్యార్థుల పాత్ర కీలకం
## సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి




మనప్రజాప్రతినిధి/రాజన్న సిరిసిల్లజూలై, 21:సమాజంలో పెరిగిపోతున్న డ్రగ్స్, సైబర్ నేరాలు మరియు రోడ్డు ప్రమాదాల నివారణలో విద్యార్థులు భాగస్వాములై కీలక పాత్ర పోషించాలని సిరిసిల్ల డీఎస్పీ నాగేంద్రచారి పిలుపునిచ్చారు.జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే ఆదేశాల మేరకు మంగళవారం రోజున ఎల్లారెడ్డిపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని రాచర్ల జూనియర్ కళాశాలలో డ్రగ్స్ దుష్ప్రభావాలు, సైబర్ నేరాలు, రోడ్డు భద్రతపై విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు.యువత మత్తు పదార్థాలకు దూరంగా ఉండి తమ లక్ష్యాల సాధనపైనే దృష్టి సారించాలి. గంజాయి, డ్రగ్స్ వంటివి ఆరోగ్యాన్ని, కుటుంబాలను, భవిష్యత్తును నాశనం చేస్తాయి. మాదకద్రవ్యాల విక్రయం లేదా వినియోగం గురించి సమాచారం తెలిస్తే వెంటనే పోలీసులకు తెలపాలి. అపరిచితుల నుంచి వచ్చే ఫోన్ కాల్స్, మెసేజ్ లు, అనుమానాస్పద లింకులు, నకిలీ వెబ్‌సైట్లను నమ్మవద్దు. ఓటీపీ, బ్యాంక్ ఖాతా వివరాలు, పాస్‌వర్డ్‌లను ఎవరితోనూ పంచుకోవద్దు. ఒకవేళ మోసపోయినట్లయితే వెంటనే 1930 హెల్ప్‌లైన్ నంబర్‌కు ఫోన్ చేయాలి లేదా సమీప పోలీస్ స్టేషన్, సైబర్ క్రైమ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలి.ట్రాఫిక్ నిబంధనల పాటించాల్సిందే మైనర్లు వాహనాలు నడపకూడదు. ద్విచక్ర వాహనాలపై వెళ్లేటప్పుడు హెల్మెట్, కార్లలో సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించాలి. నిర్లక్ష్యపు డ్రైవింగ్ కు దూరంగా ఉంటూ ఇతరులకు కూడా అవగాహన కల్పించాలి. చదువుతో పాటు క్రమశిక్షణ, సామాజిక బాధ్యత, చట్టాల పట్ల గౌరవం అలవర్చుకున్నప్పుడే విద్యార్థులు విజయవంతమైన భవిష్యత్తును నిర్మించుకోవడంతో పాటు సమాజ అభివృద్ధికి తోడ్పడగలరు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డిపేట సర్కిల్ సీఐ వెంకటేష్, ఎస్ఐ రాహుల్ రెడ్డి, కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు, పోలీసు సిబ్బంది మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు.

## సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీనియర్ సిటిజన్ వాలంటీర్ కమిటీ సమావేశం




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:సూర్యాపేట పట్టణ పోలీస్ స్టేషన్‌లో సీనియర్ సిటిజన్ వాలంటీర్ కమిటీ సభ్యులతో పట్టణ ఇన్స్పెక్టర్ మంగళవారం రోజు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శాంతిభద్రతల పరిరక్షణ, వృద్ధుల భద్రత, మరియు స్థానిక సమస్యలపై కమిటీ సభ్యులతో ఇన్స్పెక్టర్ సుదీర్ఘంగా చర్చించారు.ఈ సమావేశంలో ఇన్స్పెక్టర్ మాట్లాడుతూ.. సమాజంలో శాంతియుత వాతావరణాన్ని పెంపొందించడంలో సీనియర్ సిటిజన్ల అనుభవం, సలహాలు ఎంతో కీలకమని పేర్కొన్నారు. పట్టణంలో వృద్ధులకు ఎదురవుతున్న సమస్యలను అడిగి తెలుసుకున్న ఆయన, వారికి పోలీసులు ఎల్లప్పుడూ అండగా ఉంటారని భరోసా ఇచ్చారు. కాలనీల్లో అపరిచిత వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా సమస్య ఉంటే వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని సూచించారు. సమాజ శ్రేయస్సు కోసం వాలంటీర్లుగా ముందుకొచ్చిన సీనియర్ సిటిజన్లను ఈ సందర్భంగా ఆయన అభినందించారు.ఈ కార్యక్రమంలో సీనియర్ సిటిజన్ వాలంటీర్ కమిటీ సభ్యులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## జాతీయ రహదారులపై అక్రమణలను గుర్తించి వెంటనే తొలగించాలి




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా :జాతీయ రహదారుల పై రోడ్డు ప్రమాదాల నివారణకు సమన్వయంతో చర్యలు చేపట్టాలి రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ రోడ్డు భద్రత ప్రతి ఒక్కరి భాధ్యత జిల్లాల వారీగా రోడ్డు భద్రత చర్యలపై సమగ్ర నివేదికలు సమర్పించాలి రోడ్డు భద్రత అంశాన్ని సుప్రీంకోర్టు అత్యంత నిశితంగా పర్యవేక్షిస్తోంది జిల్లా కలెక్టర్ల తో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించిన ప్రత్యేక ప్రధాన కార్యదర్శి జాతీయ రహదారులపై రోడ్డు ప్రమాదాలను తగ్గించేందుకు అన్ని శాఖలు సమన్వయంతో పనిచేసి సమర్ధవంతమైన రోడ్డు భద్రత చర్యలు అమలు చేయాలని రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ జిల్లా అధికారులను ఆదేశించారు.మంగళవారం హైదరాబాద్ నుంచి జాతీయ రహదారులపై రోడ్డు భద్రత, ప్రమాదాల నివారణ, సుప్రీంకోర్టు మార్గదర్శకాల అమలు తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. సమీకృత జిల్లా కలెక్టరేట్ (ఐడీఓసీ) నుంచి జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతను పెంపొందించడం, రోడ్డు ప్రమాదాలను తగ్గించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. జాతీయ రహదారులపై ప్రమాదాల నివారణకు సంబంధించి సుప్రీంకోర్టు జారీ చేసిన మార్గదర్శకాలను అన్ని రాష్ట్రాలు కచ్చితంగా అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ఇప్పటివరకు బీహార్, కర్ణాటక, పుదుచ్చేరి రాష్ట్రాలు మాత్రమే సుప్రీంకోర్టుకు అనుసరణ నివేదికలు సమర్పించాయని, మిగిలిన రాష్ట్రాలు కూడా త్వరితగతిన చర్యలు తీసుకొని నివేదికలు పంపాలని సూచించారు.జాతీయ రహదారులపై అనధికారిక పార్కింగ్‌ను పూర్తిగా నివారించాలని, పెట్రోలింగ్ వాహనాల నిర్వహణను బలోపేతం చేయడంతో పాటు భారీ వాహనాల కోసం అవసరమైన పార్కింగ్ స్థలాలను జాతీయ రహదారుల సమీపంలో ఏర్పాటు చేయాలని ఆదేశించారు. జాతీయ రహదారుల అధికారులు, పోలీసు శాఖ, సంబంధిత శాఖల అధికారులతో వెంటనే సమన్వయ సమావేశాలు నిర్వహించి కార్యాచరణ రూపొందించాలని సూచించారు.జాతీయ రహదారులపై ఉన్న ఆక్రమణలను గుర్తించి నిబంధనల ప్రకారం వెంటనే తొలగించాలని, ప్రమాదాలు అధికంగా జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రత్యేక చర్యలు చేపట్టాలని తెలిపారు. జాతీయ రహదారుల వెంట ఉన్న ఆసుపత్రులను మ్యాపింగ్ చేసి అత్యవసర వైద్య సేవలు వేగంగా అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.జాతీయ రహదారుల పక్కన కొత్తగా మద్యం దుకాణాలకు ఎలాంటి లైసెన్సులు మంజూరు చేయరాదని స్పష్టం చేశారు. జాతీయ రహదారులకు అనుసంధానంగా ఉన్న రహదారుల్లో ప్రమాదాలను తగ్గించేందుకు అవసరమైన మౌలిక వసతుల అభివృద్ధి పనులను ప్రాధాన్యంగా చేపట్టాలని ఆదేశించారు.ప్రతి జిల్లా రోడ్డు భద్రతకు సంబంధించి చేపట్టిన చర్యలపై సమగ్ర కార్యాచరణ నివేదికను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపాలని జిల్లా కలెక్టర్లను ఆదేశించారు. రోడ్డు భద్రత అంశాన్ని సుప్రీంకోర్టు అత్యంత నిశితంగా పర్యవేక్షిస్తోందని, ఈ ప్రక్రియలో అవసరమైన అన్ని శాఖల సమన్వయం, పోలీసు సహకారం అందేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. అన్ని అనుసరణ నివేదికలను వీలైనంత త్వరగా సమర్పించాలని ఆదేశించారు.ఈ వీడియో కాన్ఫరెన్స్ లో రవాణా శాఖ అధికారి పురుషోత్తం రెడ్డి, ఎంవిఐ నవీన్, కలెక్టరేట్ సూపరిడెంట్ రాజేందర్ రెడ్డి ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## మల్లారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్.ఐ







మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:చింతలపాలెం పోలీస్ స్టేషన్‌సరిహద్దు వెంట పటిష్ట నిఘా.నేరాల నిరోధానికి ప్రణాళికాబద్ధమైన చర్యలు. మహిళల భద్రతకు, రోడ్డు ప్రమాదాల నివారణకు ప్రాధాన్యం. సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్‌జిల్లాలోని పోలీస్ స్టేషన్ ల వార్షిక తనిఖీల్లో భాగంగా సూర్యాపేట జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ మంగళవారం రోజున చింతలపాలెం పోలీస్ స్టేషన్‌ను వార్షిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్‌కు విచ్చేసిన ఎస్పీకి చింతలపాలెం పోలీస్ సిబ్బంది గౌరవ వందన సమర్పణతో స్వాగతం పలికారు.ఈ సందర్భంగా సిబ్బంది నిర్వహించిన కవాతు, వారి యూనిఫాం, మరియు పోలీసు పరికరాలను పరిశీలించి సిబ్బందితో కలిసి స్టేషన్ అవరణలో మొక్కలు నాటారు . అనంతరం స్టేషన్‌లోని వివిధ రకాల రికార్డులను, కేసుల నమోదు, దర్యాప్తు వివరాలను, పోలీసు సేవలను తనిఖీ చేసి, సిబ్బంది పనితీరును సమీక్షించారు. విధులు నిర్వహణ పోలీసు సేవలు అంశాలపై సిబ్బందికి సలహాలు సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ బాధితుల నుండి వచ్చే ఫిర్యాదులు, కేసుల దర్యాప్తును పెండింగ్ ఉంచకుండా సిబ్బంది తమ సామర్థ్యంతో త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు.ఆంధ్రా-తెలంగాణ రాష్ట్రాలకు మల్లారెడ్డిగూడెం ముఖ్యమైన సరిహద్దు ప్రాంతం. ఇక్కడ వివిధ పరిశ్రమలు ఉన్నాయి, మైనింగ్ కార్యకలాపాలు జరుగుతాయి, పులిచింతల ప్రాజెక్ట్ మరియు విద్యుత్ తయారీ కేంద్రం ఉన్నందున భౌగోళికంగా ఈ ప్రాంతం చాలా కీలకమైనది. అందువల్ల పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉంటూ నిఘా ఉంచాం అన్నారు. సరిహద్దు గుండా గంజాయి రవాణా, అక్రమ కార్యకలాపాలు మరియు అసాంఘిక శక్తుల కదలికలు జరగకుండా నిరంతర తనిఖీలు చేస్తున్నాం. రౌడీ షీటర్లు, సస్పెక్ట్ షీటర్ల ప్రస్తుత జీవనశైలిపై ప్రత్యేక నిఘా ఉంచామని, వారు మళ్లీ నేరాలకు పాల్పడకుండా, ప్రజలను ఇబ్బంది పెట్టకుండా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు.గత మూడేళ్లుగా ఈ పోలీస్ స్టేషన్ పరిధిలో జరిగిన నేరాల సరళిని పరిశీలించి, వాటి నిర్మూలనకు ప్రత్యేక ప్రణాళికతో పనిచేస్తున్నామని వివరించారు. సైబర్ మోసాలు, మహిళలపై వేధింపుల అరికట్టడం మరియు రోడ్డు ప్రమాదాల నివారణకు పోలీసు శాఖ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.నూతన పోలీస్ స్టేషన్ భవనం నుండి త్వరలో ప్రజలకు సేవలు అందిస్తామని అన్నారు. నూతన జిల్లాలో నూతనంగా ఏర్పడిన మల్లారెడ్డిగూడెం పోలీస్ స్టేషన్ కు మంత్రి ప్రత్యేక చొరవతో పక్క భవనాన్ని నిర్మించడం జరుగుతుందని ఈ నిర్మాణం త్వరగా పూర్తిచేసి ఇక్కడ నుండి ప్రజలకు వేగవంతమైన సేవలు అందిస్తామని అన్నారు.ఈ కార్యక్రమంలో కోదాడ డివిజన్ డీఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఇన్చార్జ్ సీఐ రామకృష్ణారెడ్డి, డిసిఆర్బి ఇన్స్పెక్టర్ మగ్దూమ్ అలీ, ఎస్సై పరమేష్, స్పెషల్ బ్రాంచ్ ఎస్సై రాంబాబు, స్టోర్ ఆర్ఎస్సై అన్వర్, డిసిఆర్బి సిబ్బంది అంజన్ రెడ్డి, శేఖర్ రెడ్డి, ఎస్పీ సీసీ సందీప్, టెక్నికల్ టీమ్ కానిస్టేబుల్ సురేందర్ రెడ్డి మరియు స్టేషన్ సిబ్బంది పాల్గొన్నారు.

## బుల్లెట్ బైక్‌ల సైలెన్సర్లను రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేసిన కోదాడ పోలీసులు




మన ప్రజా ప్రతినిధి తెలుగు దినపత్రిక సూర్యాపేట జిల్లా:కోదాడ టౌన్‌పోలీసు స్పెషల్ డ్రైవ్, 40 బుల్లెట్ బైక్ లు గుర్తింపు.హాజరైన జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్ .అతివేగంగా, పెద్ద శబ్దాలతో వాహనాలు నడుపుతూ ప్రజలను ఇబ్బందులు పెడితే సహించం.యువత ఆదర్శంగా ఉంటూ ప్రమాదాలకు దూరంగా ఉండాలి.సూర్యాపేట జిల్లా ఎస్పి నరసింహ ఐపిఎస్.కోదాడ టౌన్: నిబంధనలకు విరుద్ధంగా బైక్‌ల సైలెన్సర్లు మార్చి, అధిక శబ్దాలతో ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న వాహనదారులపై కోదాడ పట్టణ, కోదాడ ట్రాఫిక్ పోలీసులు కఠిన చర్యలు తీసుకున్నారు. సైలెన్సర్ లు మార్చి అధిక శబ్దంతో పట్టణంలో ఇష్టారాజ్యంగా తిరుగుతున్న వాహనాలను గుర్తించి చర్యలు తీసుకోవడం కోసం స్పెషల్ నిర్వహించారు ఎస్పి నరసింహ ఐపిఎస్ తెలిపినారు, ఈ ప్రత్యేక తనిఖీల ద్వారా సీజ్ చేసిన 40 మోడిఫైడ్ సైలెన్సర్లను మంగళవారం పోలీసులు రోడ్డు రోలర్‌తో తొక్కించి ధ్వంసం చేశారు. కోదాడ పట్టణంలోని రంగా థియేటర్ చౌరస్తాలో జిల్లా ఎస్పీ నరసింహ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ నరసింహ మాట్లాడుతూ.. మితిమీరిన శబ్దాలు చేస్తూ ప్రజలకు, ముఖ్యంగా వృద్ధులు, రోగులు, చిన్న పిల్లలకు ఇబ్బంది కలిగిస్తే చట్టపరంగా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ద్విచక్ర వాహనదారులు కంపెనీ సైలెన్సర్లను మాత్రమే వాడాలని, నిబంధనలు ఉల్లంఘిస్తే వాహనాలను సీజ్ చేయడంతో పాటు భారీ జరిమానాలు విధిస్తామని స్పష్టం చేశారు. పట్టణంలో ప్రశాంతతకు భంగం కలిగించే వారిపై నిరంతరం నిఘా ఉంటుందని ఎస్పీ తెలిపారు. యువత ఆదర్శంగా ఉండాలి రోడ్డు ప్రమాదాలకు గురి కావద్దు అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక డిఎస్పీ శ్రీనివాస్ రెడ్డి, ఇన్స్పెక్టర్ శివ శంకర్, ట్రాఫిక్ ఎస్సై అంజిరెడ్డి పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.